## బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి జగన్మోహన్‌రావుకు సన్మానం


గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జగన్మోహన్‌రావును సన్మానించిన కార్పొరేటర్ ముఖేశ్‌సింగ్

అబిడ్స్, నవంబర్ 11 : గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిగా టీఎస్ టీఎస్ చైర్మన్ పి. జగన్మోహన్‌రావు నియమితులు కాగా ఆయనను బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ ముఖేశ్‌సింగ్ కార్యాలయానికి చేరుకున్న పి. జగన్మోహన్‌రావును మాజీ కార్పొరేటర్ ముఖేశ్‌సింగ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ముఖేశ్‌సింగ్ మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిగా జగన్మోహన్‌రావును నియమించడంతో ఆయన పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేస్తారన్నారు. ప్రభుత్వ పథకాలను వివరించి బీఆర్ఎస్ విజయం సాధించేలా పాటుపడతారన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటు పడుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటా వివరించి పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రజల మద్దతు కూడగట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పి. వెంకటేశ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



మలక్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి శనివారం గడ్డిఅన్నారం పోచమ్మ బస్తీలో మాజీ కార్పొరేటర్లు సామ ప్రభాకర్‌రెడ్డి, తీగల సునరితారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తీగల అజిత్‌రెడ్డి, సునరితారెడ్డి దంపతులను స్థానిక మహిళలు అభిమానంతో హారతి ఇచ్చి స్వాగతం పలికారు. మా ఓటు మీకే అంటూ.. గెలిపించుకుంటామన్నారు. **- మలక్‌పేట, నవంబర్ 11**




# ప్రేమ్‌సింగ్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సెట్విన్ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు ధన్‌రాజ్

అబిడ్స్, నవంబర్ 11 : మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ బీఆర్ఎస్‌ని వీడి బీజేపీలో చేరడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి 2016 లో ప్రేమ్‌సింగ్ రాథోడ్ బీఆర్ఎస్‌లో చేరగా పార్టీ ఆయనకు పూర్తిస్థాయి సహకారాన్ని అందించిందని తెలిపారు. మొదట మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడంతో పాటు 2018 లో గోషామహల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందని పేర్కొన్నారు. 2018 లో ఆయన పార్టీ గోషామహల్ నియోజకవర్గం ఇంచార్జిగా వ్యవహరిస్తూ చెల్లని రూపాయిగా మారరని తెలిపారు. బీజేపీలో దిక్కులేదని, ఈయన ఆ పార్టీలో పోయి చేసేదేమీ లేదని తెలిపారు. సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ , నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో సముచిత స్థానం దక్కినా ..



అబిడ్స్, నవంబర్ 11 : మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు బీఆర్ఎస్‌లో సముచిత స్థానం దక్కినా పార్టీని వీడటంపై బీఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2016లో బీఆర్ఎస్‌లో చేరిన ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు పార్టీ ఆదరించి చైర్మన్ పదవి అప్పగించారన్నారు. రెండేండ్లు పదవిని అనుభవించిన ప్రేమ్‌సింగ్ రాథోడ్ 2018లో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగి పార్టీ గెలుపునకు మంచి అవకాశాలు ఉన్నా ఓడిపోయేలా చేశారని తెలిపారు. ఆయనకు నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జిగా నియమిస్తే పార్టీని నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన పార్టీని సక్రమంగా నిర్వహించలేకపోతున్నారని పార్టీ అధిష్టానం ఇన్‌చార్జి పదవిని తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి నుంచి ఏ పార్టీలో టికెట్ కావాలని కోరుకుంటారని, ఆ పార్టీలో గతంలో పని చేసిన వారు ఎక్కడ పోయినా తనకేమీ పర్వాలేదు అన్నట్లుగా టికెట్ పైరవీలు చేసి తెచ్చుకునే గొప్ప ఘనుడు ప్రేమ్‌సింగ్ రాథోడ్ అని పేర్కొన్నారు. 2018లో ఆయనకు టికెట్ కేటాయించినప్పుడు పార్టీ నాయకులు అంతా పనిచేయలేదా అని ప్రశ్నించారు. కేవలం ఆయనకు టికెట్ దక్కలేదని పార్టీ వీడటం విచారకరమన్నారు. ఆయన పార్టీ వీడినా బీఆర్ఎస్‌కు మరింత మెజార్టీ పెరుగడం ఖాయమని ఆనంద్‌కుమార్ గౌడ్ దీమా వ్యక్తం చేశారు.

### పార్టీ వీడటంతో జరిగేనష్టం ఏమీ లేదు



మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ పార్టీ వీడటం వలన బీఆర్ఎస్ పార్టీకి జరిగేనష్టం ఏమీ లేదని ఆ పార్టీ నాయకులు జయశంకర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి ఎన్నికల సమయంలో పార్టీని వీడటం తగదన్నారు.ఆయనకు పార్టీ సముచిత స్థానం కల్పించిందని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం


పార్టీలో చేరిన వారితో మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, నవంబర్ 11: సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నుంచి మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ ఆధ్వర్యంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చేశామని చెప్పారు. యువత ఉపాధి కల్పన కోసం బహుళ జాతి కంపెనీలు తీసుకొచ్చి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. రైతు బంధు పథం ద్వారా ఇప్పటివరకు రూ.389 కోట్లు, రైతు బీమా ద్వారా 24కోట్లు, రుణమాఫీ కింద 87 కోట్లు, ఆసరా పెన్షన్లు 576 కోట్లు,కల్యాణలక్ష్మి, కింద 108 కోట్లు, షాదీ ముబారక్ పథకంతో 51 కోట్లు, సీఎం సహాయనిధితో 15 కోట్ల సహాయం చేసినట్లు మంత్రి తెలిపారు. తాను చేసిన అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మారోజు రామాచారి, గొడుగు శ్రీనివాస్, యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యామ్‌గుప్తా, ఎం.ఏ.సాజీద్, దేవేందర్, ముచింతల జగన్, జాహెద్, బాలుశ్రీ ఉన్నారు.

## ప్రత్యేక నిధులను కేటాయించారు..

సైదాబాద్, నవంబర్ 11 : ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించింది. మలక్‌పేట నియోజకవర్గంలో పరిధిలో అధ్వానంగా ఉన్న రోడ్లను సుందరంగా మార్చారు. నియోజకవర్గం వ్యాప్తంగా రోడ్లలన్నింటినీ చక్కగా ముస్తాబు చేశారు. ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా గుంతల రోడ్లను బాగుచేసి వాటి స్థానంలో కొత్త రోడ్లువేస్తున్నారు. మలక్‌పేట పరిధిలో రూ.50కోట్ల వ్యయంతో రోడ్లకు కొత్త అందాలు తెచ్చారు. ఇప్పటికే డివిజన్ల పరిధిలోని నిత్యం రద్దీగా ఉండే రోడ్లను సీఆర్‌ఎఫ్‌ఈ రోడ్ల అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్లు అద్దంలాగా తయారుచేసి వాహనదారులు, ప్రజలకు కష్టాలను తొలగించారు.

### కాలనీల్లో రోడ్లకు కొత్త అందాలు..

ఆరు డివిజన్లలో పలు కాలనీల్లో కొత్త రోడ్లు వేస్తున్నారు. సీసీ, బీటీ రోడ్లను నూతనంగా వేస్తుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. కాలనీ అంతర్గత రోడ్లతో పాటు ప్రధాన రోడ్లను సుందరంగా తీర్చిదిద్దే పనుల్లో అధికారులు బిజీగా ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన నిధులతో కేటాయించిన రోడ్ల పనులన్ని శరవేగంగా కొనసాగుతున్నాయి. పనులను సకాలంలో పూర్తి చేయటానికి జీహెచ్‌ఎంసీ అధికారులు రోడ్లు వేసే పనుల్లో బిజీగా ఉన్నారు. కాలనీల్లో మరమ్మతులు చేసే రోడ్లను గుర్తించి వాటి స్థానంలో కొత్తవి వేసి ప్రజల కష్టాలను తీర్చుతున్నారు. ఇన్ని రోజుల బాధలన్ని తొలుగడంతో నియోజవర్గ ప్రజలు, వాహనదారులు సంతోషంగా ఉన్నారు.


మలక్‌పేటలో కాలనీల్లో వేసిన కొత్త రోడ్లు (ఫైల్)

## మనమే ఆదర్శం

మణికొండ, నవంబర్ 11: సంక్షేమ పథకాల అమలులో దేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణ తలమానికంగా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంభిస్తున్న ప్రజాపాలనను చూసిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు డి.రవీందర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ సంక్షేమ పథకాలతో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రానుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారీ మల్లేశ్, అధ్యక్షులు శ్రీరాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

### *బీఆర్ఎస్‌లో చేరికలు..*

శంషాబాద్ రూరల్, నవంబర్ 11: బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన యువకులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బహదూర్‌గూడ సర్పంచ్ సుజాత వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సింహ గౌడ్, మిట్టూ, అంకిత్‌గౌడ్, అఖిల్, సుధాకర్, దేవేందర్‌నాయక్, వంద మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి, నీరటి రాజుముదిరాజ్, దిద్యాల శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి నర్సింహ పాల్గొన్నారు.